REGD. NO. 40A

విడి ప్రతి 0-2-0

13-7-56 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 28 : మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 28

## ఆంధ్రభావతరంగాలు

* * *

## పత్రికా సంపాదకుడు పదవీ వ్యామోహితుడైతే......!

పత్రికాకారచయితలు పదవీ వ్యామోహితులైతే, ఆ వ్యామోహాతే పత్రిక విధానాలకు మార్గదర్శకాలైతే, రాజకీయ నాయకులకు, పాఠకులకుకూడా తీరని అపకారమే జరుగుతుంటుంది. సంపాదకుడుగాని, నిర్వాహకుడుకాని ప్రత్యక్షంగా అధికార రాజకీయాలకు ఆశపడితే, విధానాలతో నిమిత్తంలేకుండా, వ్యక్తులపై అభిమాన దురభిమానాలు క్షణంలో మారుతుంటాయి. అందువల్లనే పత్రికా నిర్వాహకులు ప్రత్యక్షంగా ఎన్నికలలో పాల్గొనకుండా, విధానాలమీద ప్రచారం గావించి, రాజకీయాలలో బలవత్తరమైన స్థానాన్ని సంపాదిస్తుంటారు. విదేశాలలో పత్రిక పేరు చెబితే దానివైఖరి స్పష్టంగాచెప్పే అవకాశముంటుంది.

పత్రికలలోకూడా భేదాలున్నాయి. దినపత్రికలంటే ప్రజలు కేవలం నిష్పాక్షిక వార్తలనందించేసాధనాలుగా భావిస్తుంటారు. కాని అవిపార్టీప్రచార సాధనాలుగాకూడా వుంటాయి. ఇది మనదేశంలో క్రొత్తఏమీకాదు. విదేశాలలోకూడావున్న విషయమే. వారపత్రికలు, మాసపత్రికలు అట్లాకాదు. అవి వివిధ విషయాలపై విమర్శలు గావించడం పరిపాటిగా వుంటుంది. విమర్శా సహితంగాని వార్తలంటే వారపత్రికలను కోరేవారుండరు.

కాని మనదేశంలో, ముఖ్యంగా మన రాష్ట్రంలో తెనుగు దినపత్రికలు వారపత్రికలను మించిపోయాయి. మరాతత్వంలో ఏ రాజకీయ నాయకునికి తీసిపోనిరకంగా యివితయారయినవి. అందులో ఒక పత్రికమరి బొమ్మలద్వారా, పేర్లద్వారా రాజకీయ నాయకులను వక్రంగా చిత్రించి, వారి పలుకుబడిని తగ్గించుటకు ప్రయత్నిస్తున్నది.

నిన్న మొన్నటివరకు ఒక నాయకునిపై ధ్వజమెత్తింది. ఆ దండయాత్రే అటువంటిది యిటువంటిదిగాదు; ఆ దండయాత్ర పుణ్యమా అంటూ ఆ నాయకుని పేరు పెరిగిందిగాని తరగలేదు. ఇది అట్లావుండగా వున్నట్లుండి, యింతకు ముందువరకు తానెవరికైతే సహాయకారిగా వుంటూ, సమర్థిస్తూ, ప్రాధాన్యత నిస్తుండినదో, ఆ నాయకులిరువురిపైన యీ పత్రిక కత్తికట్టింది యిప్పుడు. కదిలితే మెదిలితే కార్టూనేగాక, పేరులు వికృతం చేస్తున్నదికూడా.

ఈ పత్రిక ఆగ్రహానికి గురియైన నాయకులలో ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారొకరు. వారికి సంబంధించిన మంత్రులు. రెండవవారు రంగాగారు, వారి అనుచరులు.

వీరిరువురు యీపత్రికనవడిపే పెద్దమనిషికి ఏమి అపకారంచేశారు? నిన్నటివరకు అభిమానిస్తుండిన గోపాలరెడ్డిగారిపై యీనాడు ఆకస్మాత్తుగా దండెత్తవలసిన అవసరమేమిటి? యింతవరకు ప్రాధాన్యతనిస్తుండిన రంగాగారిని న్యాయనతే పరచ ప్రయత్నించుటకు కారణంఏమిటి? దీనికి సమాధానం ఒక్కటే కనబడుతుంది. రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయంలో యీ యిరువురు నాయకులు తనకు వ్యతిరేకంగా చేశారని యీ సంపాదకుని భ్రమ.

కాని యదార్థమాలోచిస్తే, యీ యిరువురుకూడా ఆ సంపాదకునికి వ్యతిరేకంగా చేసిందిలేదు. ఈ విషయంలో పార్లమెంటరీబోర్డుకు రంగాగారు వ్రాసిన వృత్తాంతం మీా రాజకీయ పరిశీలకునికందజేయబడింది. అందులో యీ సంపాదకుని వ్యతిరేకించవలేదు సరికదా, వారి అభ్యర్థిత్వాన్ని బలపరచడం జరిగింది. అంతేకాదు, ఆసంపాదకుని ప్రతిభాపూర్వకమైన రచనాపాటవాన్నికూర్చి చక్కని ప్రశంసకూడావుంది. అయితే పాత సభ్యుడైన మరొక సంపాదకుని తీసివేసి, వీరికి యివ్వమని వాయకోరలేదు. ఖాళీయైన మూడు స్థానాలలో, పాతవారిని యిద్దరిని సెలక్టు చేస్తూ, కారణంలేకుండా మూడవవారిని త్రోసివేయుమనడం సబబుగావుంటుందా? అందువల్లనే గోపాలరెడ్డిగారు,రంగాగారు పాతవారిని అట్లనేవుంచి, నాల్గవస్థానంకూడా కాంగ్రెస్ అభ్యర్థికి వచ్చే అవకాశాలు హెచ్చుగా వున్నవి కాబట్టి, ఆ స్థానికి యీ సంపాదకుని సెలక్టుచేయుమని సూచించారు. ఇది తప్పా? అభ్యర్థుల నిర్ణయంలో న్యాయము, ధర్మము పాటించాలంటే, యింతకంటే ఏమి చూపిస్తారు?

ఈ యిరువురు నాయకులు పరే వ్యతిరేకించారనుకుందాము. తాను క్రొత్తగా ఆరాధించే ముఖానాయకులు ఏమిసహాయం చేసినట్లు? తనమీద వారికి అంత అభిమానముంటే, మూడవ స్థానానికే నిర్ణయింపకేసే పలుకుబడి వారికి లేకపోయిందా? పోనీ శ్రీమతి యశోదారెడ్డిగారిని గెలిపించగలిగినప్పుడు, నాల్గవ స్థానానికి యీ సంపాదకునే నిర్ణయించి గెలి

—కొరవ 7 వ పేజీలో

## లఘు విమర్శలు

ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు, చొక్కశుద్ధిగల రాజకీయవాది శ్రీ అశోక మెహతా కాంగ్రెస్‌లో చేరుతారని వార్త.

కాంగ్రెస్ కొంతకుకొంత అభ్యుదయ పథంలో నడుస్తున్నదనడానికి యిదొక నిదర్శనం. కాంగ్రెస్ లో వామపక్షం బలపడడానికి మెహతాగారి ప్రవేశం దోహదమీయగలదు.

◆ ◆ ◆

కాంగ్రెస్ అభ్యర్థిత్వంకోరేవారు విధిగా రెండు సంవత్సరాలు కాంగ్రెస్ సభ్యులుగా, యాక్టివ్ మెంబర్లుగా అయివుండాలని, ప్రత్యేకపరిస్థితుల్లోతప్ప యీ సూత్రాన్ని సడలించడలచుకోలేదని, ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శి పిడతల రంగారెడ్డిగారు ప్రకటించారు.

పిడతలవారుచెప్పిన సడలింపు తన ముఠావారి విషయంలోనూ, నియమం పాటింపు వ్యతిరేకులవిషయంలోనూ వుంటుందని మనం భావ్యం చెప్పవచ్చునేమో!

◆ ◆ ◆

మధ్యప్రదేశ్‌లో 6–14 సంవత్సరాల మధ్యవారికి వుచితవిద్య; 20 ఎకరాలలోపు వున్న రైతుబిడ్డలకు, 50 ఎకరాలకుమించిన రాజకీయ బాధితుల పిల్లలకు మెట్రిక్యులేషన్ వరకు వుచితావకాశాలు కల్పించుటకు ఆ ప్రభుత్వం నిర్ణయించిందట.

ఈ మంచిపనిచేసిన శుక్లాప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము. గోపాలరెడ్డిగారి ప్రభుత్వంకూడా యిలాంటి అభినందనలు పొందుటకు కృషిచేయుగాక!

◆ ◆ ◆

బీహారులోని బెంగాలు భూభాగాలను బెంగాలుకుమార్చుచేసే కేంద్రప్రభుత్వ

—కొరవ 12 వ పేజీలో

కవిరాజ్ యన్. యన్. సేన్‌గారి

72 సం॥ల నుండి వుండు శక్తివంతమైన మందులు

1. పంచతిక్త కషాయం.
మలేరియాకు చాల కాలాన్నుండి పేరుగాంచినది. లివరు స్ప్లీను వ్యాధుల పోగొట్టి ఆరోగ్యము నిచ్చును.

2. అమృతవల్లి కషాయం.
రక్త అభివృద్ధికి మంచి టానిక్కు. చర్మవ్యాధులు కూడ పోవును.

3. బృహత్ అమృతవల్లి కషాయం:-
రక్తమును శుద్ధిపరచుటలోగొప్పఔషధము. మొండి వ్రణములను మాన్పుటలోను, విషమువలన చెడిన రక్తమును శుద్ధిపరచుటలోను ప్రశస్తమైనది.

4. కర్పూరారిష్టం.
వాంతులున్నా–వుండకున్నా అన్నిరకాల భేదులను వెంటనేఆపుతుంది. కలరాను తక్షణంఆపుతుంది. ఒక్కసీసా అనేక ప్రాణాలను రక్షిస్తుంది.

5. ప్రసూతారిష్టం.
బిడ్డతల్లులకు, కాబోయే బాలింతలకు ప్రత్యేకముగా తయారు చేయబడిన దివ్యౌషధము.

6. కస్తూరి కల్పరసాయనము.
గుండెకుగొప్పటానిక్కు. ఇంగువతో తయారు చేయబడినది. అన్నిటికి మించినమందు.

కవిరాజ్ యన్. యన్. సేన్ అండ్ కంపెనీ,

(ప్రైవేట్) లిమిటెడ్.

18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్డు – కలకత్తా-1.

ఆంధ్రాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:- పి. ఆర్. గోపాల్ బ్రదర్సు – నెల్లూరు.

# కమ్యూనిస్టుపార్టీ పేరుతో రష్యాలో దోపిడిదార్లు!

## స్టాలిన్‌పై నిందా యుద్ధం, కృశ్చేవ్ ముఠా క్రొత్త ఎత్తుగడలు మాత్రమే

### రష్యా స్వర్గసీమకాదు - అది రక్తపుటేరు - స్టాలిన్ నిర్మించిన చీకటికోన - సిధిల మానవుల చెరసాల - అని కృశ్చేవ్ స్పష్టంగా తేల్చి చెప్పివేశాడు



"చచ్చిన స్టాలిన్‌పై మేమంతా తలా ఒక రాయి వేస్తూంటే నీవు వూరకున్నావేమి? కామ్రేడ్. నీవుకూడా రాళ్లురువ్వవయ్యా"—
(ఈ వ్యంగ్య చిత్రమును గీచినది, వాషింగ్టన్ పోస్టుటైమ్సు హెరాల్డు పత్రిక కార్టూనిస్టు — క్రెడిట్ హెర్‌బ్లాక్)

స్టాలిన్ చంపుతాడనే పిరికితనంతో నోరు మెదపను సాహసించలేనని కృశ్చేవ్—

ఆశయసాధనకు ఆత్మబలిదానం చేయమని ప్లాట్‌ఫారం ఉపన్యాసాలలో వుద్ఘాటించే నీవు - ప్రాణంకొరకు సిద్ధాంతములను అమ్ముకొనిన అవిశ్వాస పరుడవుఅని టొగ్లియాటీ-

అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీకన్నా అమెరికా సెక్యూరిటీ డిపార్టుమెంటే చురుకైనదని పిస్తూంది అని ఫ్రెంచిపార్టీ నాయకుని కన్నీరు—

కమ్యూనిజాన్నే అప్రతిష్టపాలు చేయును నేటి రష్యానాయకులు ప్రయత్నిస్తున్నారని ఇండోనేషియా కమ్యూనిస్టు కార్యదర్శి ప్రకటన—

రష్యా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి, పరిపాలకుడు అయిన కృశ్చేవ్ స్టాలిన్‌పై వెల్లడించిన అభిప్రాయములను, వాటిలోనుపాటులను జమీన్‌రైతు గతంలో కొన్నిప్రత్యేక వ్యాసములలో వివరించింది. ఇప్పుడు మరి కొన్ని విషయాలు బయటపడుతున్నాయి. యీ విషయాలపై మనం పరిశీలనకు దిగే ముందు ఒక్క విషయాన్ని గుర్తించాలి. "పచ్చి అబద్ధమయినా, తుచ్ఛనీచమయినా. ప్రచారబలంతో సత్యంక్రింద మనుషుల మనస్సులలో మార్చవచ్చును." అనేది సత్యం అని ఒప్పుకోనక తప్పదు. అల్లాగే నిజం నిలకడపై బయటపడుతూందనేదీ సత్యమే. కాని యీ గమనంలో విజృంభించే ధూర్త, అభూత, అబద్ధాల ప్రచారం ప్రభావంలో రూపొందే మనుషుల స్వరూపం ఏమికాను అనేది పరిశీలించదగిన విషయం. ప్రసిద్ధ మనస్తత్వశాస్త్రజ్ఞుడు సిగ్‌మండ్ ఫ్రాయిడ్ బ్రతికివుంటే, శోకలోకాన్ని రూపొందించిన ప్రఖ్యాత నాటక రచయిత షేక్‌స్పియర్ ఒకక్షణం ప్రాణం ధరించగలిగితే, లేక పేరుమోసిన హాస్యరచనాశాలి వుడ్‌హౌస్ బ్రతకగలిగితే. కమ్యూనిజం పేరుతో - మానవత్వం పేరుతో - ఒకమతా దేశాలను దేశాలను అదిరించి, బెదరించి, హింసించి, వంచించి స్వాధీనం చేసుకొని, చరిత్రలో ఎంతనాటకం, ఎన్ని సంవత్సరాలు ఆడగలిగారో చక్కగా చిత్రించివుండేవారు. చరిత్ర ఇట్టి సంఘర్షణలలో చిక్కుకున్నప్పుడు మనకట్టి ప్రముఖరచయితలు లేకపోయ్యారు.

మానవజాతిని శాశ్వతంగా బానిస వ్యవస్థలో అట్టిపెట్టను, శారీరకక్రౌర్యం చాలదని, మానసిక దౌర్బల్యమును, బుద్ధి జడత్వమును వ్యాపింపజేయును కమ్యూనిజం, నాజీజం, ఫాసిజం పేరుతో తలఎత్తిన నియంతృత్వాలు చేసిన, చేయనున్న క్రూరప్రయత్నాలను జార్జి ఓర్‌వెల్ తన ప్రముఖ 1984 అనే నవలలో చిత్రించారు. ఆనాడు ఆయనను నిందించిన అమాయక విజ్ఞానులనబడేవారు, నేడు

మల్లిక్

రష్యానుండివినిపిస్తున్న వార్తలకు విస్తుపోతున్నారు. స్వర్గీయ కార్ల్ మార్క్సు ఒక క్షణం లండన్ సమాధినుండి లేచి చూడగలిగితే - ఆయన పేరుతో - అక్రమ సంతాన వారసులుగా ప్రవర్తించి, మార్క్సు అభిప్రాయములను లక్షలాది విశ్వాసపాత్రుల చిందిన రక్తంతో మలినమయి పోయినందుకు, ఇక తన పేరు భూలోకంలో వినిపించకుండా

## కాదు, అని కమ్యూనిస్టులంటే వారిని. పిచ్చాసుపత్రికి పంపాలె

వుండేందుకు పాతాళలోకంలో సమాధి అవుతాడేమో! "యెడారిలో చల్లని నీటికొరకు పరుగులెత్తినట్లు కమ్యూనిజంకొరకు పరుగెత్తినాను. - వడిలో మృతజీవుల ఎముకలు, కుళ్ళిన హృదయాలు, చివికిన బొందెలు కనుపించాయి" అని వ్రాసిన ఆర్థరు కోసలర్‌ను, ప్రజాస్వామ్యం, శ్రామికులరాజ్యం పేరుతో ఒక కిరాతక బృందం ప్రపంచమును కబళించను చేసే కుట్రే కమ్యూనిస్టు వుద్యమం అని ప్రముఖసోషలిస్టుశాస్త్రజ్ఞులు చేసిన హెచ్చరికలను లోకం విస్మరించినప్పుడు, అట్టి రాజకీయ ప్రవక్తలను ప్రజా వ్యతిరేకులుగా కమ్యూనిస్టులు చిత్రించినప్పుడు, ప్రచార ఉధృతం అబద్ధాల ఘోషలో అంతా నిజమేనని తలలు వూచిన తటస్థమానవులు నేడు ఘోర మనోచింతనకు లోనయ్యారు.

యీ రాద్ధాంతము ఒకరకంగా మంచిదని చెప్పకతప్పదు. దొంగలరాజ్యంలో న్యాయమూర్తికూడా దొంగేఅవుతాడు. అందువలన కృశ్చేవ్ ప్రకటనల ప్రాధాన్యత అంత ప్రధానమైనదేమీకాదు. కానిహంతకులు కలహించినప్పుడు హత్యకు సంబంధించిన భోగట్టా బయటపడ్డట్టు. స్టాలిన్‌పై కృశ్చేవ్ ప్రారంభించిన యుద్ధం — అసలు కమ్యూనిజంఅంటే ఏమిటో. అదిఎట్లా ఈ 40 సంవత్సరాలు సాగిందో తెలుసుకొనను కృశ్చేవ్ గొప్పగాతోడ్పడ్డారు. అందుకుమనం ఆయనకు కృతజ్ఞులంతాయివుంటాము.

### అసలు రాద్ధాంతం

కమ్యూనిజాన్ని రష్యాఎప్పుడూ తన స్వప్రయోజనాలకు వినియోగించుకొంది. జారు కాలంలో అనుసరించిన పంపిణీ జాతీయ తత్వంకన్నా — కరడుగట్టిన జాతీయతత్వాన్ని అనుసరించింది. విప్లవంలోవూదిన నినాదములన్నీ కాలగర్భంలో అంతర్ధానమై పోయాయి. జాతుల స్వయంనిర్ణయం హక్కు అని ప్రకటించినరష్యా — అన్నిజాతులను అణగద్రొక్కి, తుదకు పాన్ స్లావిజమును చేపట్టింది. వర్గరహితసమాజమని ప్రకటించినరష్యా తీవ్రమైన వర్గముల సృష్టించింది. దీనిని ఎదిరించిన నిజమయిన కమ్యూనిస్టులను, మార్క్సిస్టులను రష్యన్ కమ్యూనిస్టుపార్టీ, ప్రభుత్వం హతమార్చివేసింది. ఇట్టివిధానం నిరాటంకంగా సాగించుకొనను — నియంతృత్వమొక్కటే శరణ్యం. కార్మికవర్గ నియంతృత్వంఅన్న మార్క్సు నినాదమును చక్కగా వంచించగలిగారు. నిజానికి యీ నినాదముయొక్క బాగోగుల సంగతి ఇప్పుడు అప్రస్తుతం. కాని మార్క్సు అభిప్రాయంలో, పెట్టుబడిదారీ సమాజంలో అన్ని వర్గములు అంతర్ధానమయుపోయి, అధిక సంఖ్యాక ప్రజలు కార్మికులుగా తయారవుతారని, కొద్దిమంది పెట్టుబడిదారులుగా మిగిలిపోతారని, అందువలన కార్మికవర్గ నియంతృత్వమంటే — అధికసంఖ్యాక పరిపాలనఅని ఆయన అభిప్రాయపడ్డారు.

రష్యాలో అది జరుగలేదు. ఆ నినాదం చాటున అల్పసంఖ్యాక నియంతృత్వం — అదీ పార్టీనియంతృత్వాన్ని నెలకొల్పారు. అల్లా వరుసన ఒక ప్రత్యేక దోపిడిదారులఅధికారవర్గంఅచ్చట తలఎత్తింది. వుత్పత్తి పెంపకమును యీ విధానంతో ముడివేసి ప్రచారంతో నియంతృత్వమును సత్యపరచను బ్రహ్మాండమైన ప్రయత్నంజరిగింది. వుత్పత్తి పెంపకమే సర్వస్వం అయితే — ఎన్నో పెట్టుబడిదారీ దేశాలనుకొన్నవి రష్యాకన్నా ఎంతోముందున్నాయి.

నేడు కమ్యూనిస్టు ప్రపంచంలో లేగిన కల్లోలం యీ ప్రధానమయిన విషయాలపై కేంద్రీకరించి — చర్చించుకొనగలిగితే గొప్ప ఫలితాలు కలుగగలవు. ఇదివరలో, రష్యాలో జరిగిన లక్షలాదిప్రజల సంహారం, వేలకొలది వ్యవసాయుల హత్యలు ఒక్కస్టాలిన్‌కే

— [illegible] 11 వ పేజీలో

సౌందర్యోపాసకులకు నూతన కానుక!

అశోకా రాయల్ టాల్కం పౌడరు డీలక్సు




నూతనంగాతయారైన ఈ పౌడర్ — మేలురకం వస్తువులతో నిపుణుల వల్ల తయారైనది. రోజంతా నూతనోత్సాహంగా, హాయిగా, చల్లగా, శౌబాపరిమళముతో ఉండడానికి మీకు సహాయపడుతుంది. నేడే ఉపయోగింపుడు.

అందమైన 2 సైజుల డబ్బాలలో దొరకును. వెంటనే మీ డీలరును విచారింపుడు.

విజయా కెమికల్సు - మద్రాసు.7.

# రైతాంగాన్ని చీల్చుటకు స్వప్రయోజకుల యత్నం

## స్వార్థపరుల దుష్ప్రచారానికి రైతాంగం తావివ్వకూడదని శ్రీ ఓబులరెడ్డి

### రైతు సమ్మేళనం - కాంగ్రెస్‌కు, ప్రజాస్వామ్యానికి మద్దతు నిచ్చిందిగాని నిర్వీర్యపరచలేదని వివరణ

### పామూరులో జయావహంగా జరిగిన జిల్లా రైతు సమ్మేళనం మహాసభ

నెల్లూరుజిల్లా కిసాన్ సమ్మేళనం మహాసభ 9 తేది, కనిగిరితాలూకా పామూరులో అత్యంత వైభవంగా జరిగింది. ఆచార్యరంగా, వ్యవసాయమంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డి, రాష్ట్రీయకృషకసంఘ కార్యదర్శి శ్రీ త్రిపురాని రాఘవదాసు, శాసనసభ్యులు శ్రీ ఎన్. చెంచురామానాయుడు, దివి కొండయ్య, మాలాపాహెబు ప్రభృతులనేకమంది పాల్గొన్నారు.

మంత్రిగారు, రంగాగారు వినుకొండనుండి 9 తేది సాయంకాలం 4 గంటలకు పామూరు విచ్చేశారు. మంత్రిగారికి అధికారులు, అనధికారులు పెక్కుమంది స్వాగతమిచ్చారు.

వారని, యిలాంటి చిన్నస్తంభాలుండబట్టే, కాంగ్రెస్ అనే పెద్దభవనం నిల్చుటకు సాధ్యపడిందని, యీ పనిచేసినందుకు రంగాగారికి కృతజ్ఞతచెప్పవలసివుంటుందని,ఓబులరెడ్డిగారు వెలిబుచ్చారు.

#### స్వప్రయోజనంకొరకు కులతత్వం ఆపాదిస్తున్నారు

నూటికి 75మందిగావున్న రైతాంగానికి తగినంత గుర్తింపు దొరకడంలేదని, కాస్తో కూస్తో గుర్తింపులేకుండాపోలేదని, రెండవ పంచవర్ష ప్రణాళిక జయప్రదంగా సాగాలంటే రైతులను గుర్తించి, వారిచేత పనిచేయించుకుంటేతప్ప లాభంలేదని తేలిందని, యిదంతా రంగాగారి పుణ్యమని, రంగాగారు లేకుంటే రైతోద్యమం లేదని, కాని ఉద్యమం తగినంత బలపడలేదని,



ఆచార్య రంగా

న్నారు" అన్నారు మంత్రిగారు.

#### నెల్లూరుజిల్లా సాదృశ్యం

దీనికి ఉదాహరణగా ఓబులరెడ్డిగారు, నెల్లూరుజిల్లాకు సంబంధించిన ఒక సాదృశ్యాన్ని వివరించారు. —"ఈ స్వార్థపరుల ప్రచారానికి యీ జిల్లాలోజరిగిన విషయం ఒకటి చెప్తాను. మేము రాష్ట్ర కాంగ్రెస్‌లో ఆరుసంవత్సరాలు పెత్తనం జేశాము. ఒకపెద్దమనిషి నన్నువుపయోగించుకుని పని జేయించుకున్నాడు.

ప్రచారం మొదలుపెట్టారు. వాలుకకు అద్దులేదు" అని ఓబులరెడ్డిగారు వెలిబుచ్చారు.

#### చిత్తూరు ఉదాహరణ

ఈ విధంగా ఎన్ని దృష్టాంతరాలనైనా చెప్పగలనంటూ ఓబులరెడ్డిగారు మరొక సంఘటనను వివరించారు. "చిత్తూరుజిల్లాలో రెడ్డికులానికిచెందిన ఒక కమ్మ వ్యక్తిని అధ్యక్షునిగా పెట్టమన్నారు. రంగాగారు అతనిని ఎంత మాత్రం వద్దన్నారు, కాని అతడినే పెట్టాము. ఆ బాధ్యతంతా పూర్తిగావాడే. కాని ఆ వ్యక్తి వద్దని వ్యతిరేకించిన రంగాగారిని, పెట్టమన్నవారే కులతత్వవాది అని దుష్ప్రచారం చేశారు. ఒక మహోత్కృష్ట ఆశయాన్ని సాధించదలచినవ్యక్తిపై యిలాంటి ప్రచారం చేయడం నీచము" అన్నారు. "మన మనకు అనుకూలగా యితరులను అంచనా వేయకూడదు. మన కేబులులో వున్న కొలబద్దతో కొలవకూడదు. అలా కొలవనివ్వడం ప్రజలతప్పు" అని హెచ్చరించారు శ్రీ ఓబులరెడ్డి.

#### రైతుసమ్మేళనం కాంగ్రెసుకు, ప్రజాస్వామ్యానికి మద్దతునిచ్చిందా? నిర్వీర్యపరచిందా?

కూలీలకు ట్రేడ్ యూనియన్‌లాగా, రైతులకు ఒక సంఘం అవసరమని చెప్తూ ఓబులరెడ్డిగారు యిలా అన్నారు "1946 — 48 మధ్యన కమ్యూనిస్టుల ప్రచారాన్ని గుర్తుపెట్టుకుంటే, యీ రైతు సంఘం చెలియలికట్ట మాదిరిగా వుండి, కాంగ్రెస్ రక్షింపబడిందని నా వుద్దేశ్యం. ఈ విషయం ఋజువయిందికూడా. రంగాగారి నాయకత్వం చెడకుండా వున్నదానివల్ల యింత బలం ఏర్పడింది. 1952 ఎన్నికలలోవిభేదాలువచ్చాయి. పెద్ద దుస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ దెబ్బతిన్నది. తిరుగా 1955 వచ్చేసరికి ఐకమత్యం కలిగింది. ఎంతటి విజయం కలిగిందో చూడండి! అందువల్ల రైతు సంఘం సాధించిన విజయాలను ఏ వ్యక్తీగూ తుడిచిపెట్టలేరు. స్వప్రయోజనంకొరకు దీనిని వ్యతిరేకించేవారుకూడా ఒప్పుకోక తప్పదు"

1952 ఎన్నికల అనంతరం జరిగిన సంఘట

—కొరవ 9 వ పేజీలో

## నాగార్జునసాగరం ప్రభుత్వ-ప్రజల ప్రాజెక్టని ఆచార్య రంగా



శ్రీ ఓబులరెడ్డి

#### ప్రతినిధుల సమావేశం

ప్రథమంలో డెలిగేట్లసమావేశం జరిగింది. అన్నితాలూకాలనుండి, ముఖ్యంగా కందుకూరు డివిజన్ నుండి, ఎక్కువగా ప్రతినిధులు వచ్చారు. ధనేంకుల నరసింహంగారు, ఓబులరెడ్డిగారికి, మహాసభకు వచ్చినవారికి స్వాగతం చెప్పారు. రాఘవదాసుగారు రైతు సంకీర్తనం గావించి రైతుసమ్మేళనంయొక్క ఆశయాలను వివరించారు.విజయరాజకుమార్ గారు రైతుసమ్మేళనం కాంగ్రెసుకు వ్యతిరేకంకాదని స్పష్టపరిచారు.

తర్వాత మంత్రి శ్రీ ఓబులరెడ్డిగారు గంటసేపు చక్కగామాట్లాడారు. రంగాగారిమీద, రైతు సమ్మేళనంమీద వ్యతిరేకులు గావించే దుష్ప్రచారాలను విశేషంగా ఖండించి, ఎవరెన్నిరకాలుగా అనుకున్నా రైతు సేవను మానేదిలేదని ఖచ్చితంగా చెప్పారు. తాము కాంగ్రెస్‌లో పెత్తనం వహించినపుడు రైతు సేవకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చామని, యితర వర్గసంఘాలకుకూడా ప్రోత్సాహమిచ్చామని, దీనివల్లనే రంగాగారిని పతితలలు, పదివేలు కలవాడుగా వ్యతిరేకులు చిత్రించే

అందువల్ల వారికోర్కెలు నెరవేరడంలేదని ఓబులరెడ్డిగారన్నారు. "రైతులుతమబలాన్ని ప్రదర్శించుకోలేక పోతున్నారు. కల్లబొల్లి మాటలకు లొంగిపోతున్నారు. రైతులు అమాయకులు. ప్రమాదంవచ్చినపుడు కదలడమేగాని రాకపూర్వమే గుర్తించే స్వభావంకాదు. రైతులలో వుదాసీనత హెచ్చు. స్వార్థపరులు తమ స్వప్రయోజనంకొరకు రంగాగారికి కులతత్వం ఆదిపాస్తున్నారు. వారు కమ్మవారుగా పుట్టడమే పాపంగా వున్నట్లున్నది. ఇక్కడ పకే కులతత్వంతో చేస్తున్నారంటారు. రాష్ట్రింవాటినతర్వాత రైతులలో పనిచేస్తున్నారంటే వారూ కమ్మవారేనా? అక్కడా కమ్మతత్వంతో పనిచేస్తున్నారా?" అని ప్రశ్నించారు ఓబులరెడ్డిగారు.

స్వార్థపరుల యీ ప్రచారాన్ని ఓబులరెడ్డిగారు యీవిధంగా వర్ణించారు, "బడిలో పంతులుబాధ తప్పించుకోవాలనే విద్యార్థి జ్వరములాంటి కారణాలంచెప్తే బయటకు కనబడేవి కాబట్టి, కడుపునొప్పిఅంటే ఒకరు చూచేదికాదు కాబట్టి ఆకారణంచెప్తే విధిలేక పంపించివేయవలసివుంటుంది. ఏలోపము లేని మన నాయకుని కొందరు స్వార్థపరులు తమస్వప్రయోజనం అప్రతిష్టపాలుగావించాలని ప్రయత్నిస్తున్నారు. ఏవిధంగానూలోపం ఎత్తిచూపలేరు కాబట్టి, సులభంగా అతుక్కుపోతుందికాబట్టి, కులతత్వవాది అని అంటు

తనవర్గానికిచెందిన ఒకవ్యక్తికి జిల్లాబోర్డు అధ్యక్షపదవి యిప్పించుకున్నాడు. దీనికంతా నేను సారథిని. ఈ విషయమంతా రంగాగారికి ఏం తెలుసు పాపం! కాని నాచేత యీపనిజేయించుకున్న ఆ వర్గంవారే, పని అయిపోయిన తర్వాత, రంగా కమ్మవాడుకాబట్టి, కమ్మవాన్నే అధ్యక్షున్నిజేశాడు అని విష

VISIT
VENUS BOOK HOUSE
For All College & School Books.
TRUNKROAD ★ NELLORE
★ వీనస్ బుక్ హౌస్ ★
పబ్లిషర్సు & బుక్ సెల్లర్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు
(రాజవీధి బిల్డింగులో)
మీకే పుస్తకములు కావలసినను, స్టేషనరీ సామానులు, అన్ని రకములైన కాలేజి పుస్తకములు సరసమైన ధరలకు దొరుకును.
S. S. L. C. Inter B. A., B. Sc., టెక్స్టుబుక్కులు, గైడ్లు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి.
—S. SUBBARAMAIAH & BROS.,
Proprietors.

# 'పేదలనుగూర్చి ప్రతిపక్షంవారు ప్లాట్‌ఫారంపీద కన్నీరు కారుస్తారు : నేను ఆచరణలో సహాయం చేస్తాను'

## చేర్మెన్ ఎన్నిక అనంతరం ప్రతిపక్ష సభ్యుల విమర్శలకు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి సమాధానం

## గూడూరులో శ్రీ సిద్దయ్యనాయుడుగారి ఎన్నిక : ప్రతిపక్షం వాకౌట్

[illegible]



శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి



శ్రీ సి. సిద్దయ్యనాయుడు

### అభినందనలు

[illegible]

### గూడూరు

గూడూరు పురపాలక సంఘమునకు నూతనముగా ఎన్నుకొనిన సభ్యులచే చేర్మను ఎన్నుకొనుటకుగాను 12 తేదీపుదయం ఎన్నిక ఆఫీసరైన చేర్మను అయినగూడూరు సబ్ కలెక్టరు శ్రీ యస్. క. పేట్ గారి అధ్యక్షతను జరిగిన ప్రత్యేక సమావేశంలో మాజీ చేర్మను శ్రీ పనబ్బులేటి సిద్దయ్యనాయుడుగారు తిరుగా చేర్మనుగా ఎన్నుకొనబడ్డారు.

మొదట అందరి సభ్యుల ప్రమాణ స్వీకారము జరిగినది.

తరువాత చేర్మను ఎన్నికకు అభ్యర్థిగా శ్రీ సిద్దయ్యనాయుడుగారి పేరును శ్రీ పూడి వీరరాఘవయ్యగారు సూచించగా శ్రీ. పి.సి. సుబ్బయ్యగారు బలపరచారు. వారికిపోటీగా శ్రీ అనపల్లి సుబ్బరామ రెడ్డిగారి పేరును జనాబ్ షేకూరు హాషింసాహెబుగారు సూచించగా శ్రీ పేట వెంకటసుబ్బయ్యగారు బలపరచారు. ఎన్నికలో అభ్యర్థులిద్దరు ఓటుచేయలేదు. శ్రీ సిద్దయ్యనాయుడుగారికి 9 ఓట్లు, శ్రీ అనపల్లి సుబ్బరామ రెడ్డిగారికి 5 ఓట్లువచ్చి, శ్రీ సిద్దయ్యనాయుడుగారు చేర్మనుగా ఎన్నికైనట్లు ప్రిసైడింగు ఆఫీసరుగారు ప్రకటించారు. ఫలితం తెలిసిన వెంటనే సుబ్బరామిరెడ్డిగారివర్గం 6 మంది హాలునుంచి వెళ్ళిపోయారు.

[illegible]

### అంధ్రభావతరంగాలు

[1 పేజీ తరువు]

[illegible]

—మా రాజకీయ పరిశీలకుడు.

### కురిచేడు విమాన ప్రమాదం

9 తేది వుదయం 10-గంటలకు కురిచేడుకు 1½ మైలు దూరంలో ఒక జెట్‌విమానము, దానికి సంబంధించిన వైమానికుడు ఎజి. కె. చంగప్ప కూలినారు. విమానంమాత్రం పూర్తిగా ధ్వంసమైపోయింది. చంగప్పకు మాత్రం స్వల్పగాయాలు తగిలినవి. పామూరు మహాసభకు వినుకొండనుండి వస్తుండిన ఆచార్య రంగా, మంత్రి శ్రీ ఓబులరెడ్డి గారలు యీ విషయం తెలిసి, ప్రమాదం జరిగినచోటకు వెంటనేవెళ్లి, చంగప్పను కురిచేడుకు తీసుకొనివచ్చి, ప్రథమ చికిత్స చేయించారట.

చంగప్ప ఆరోజు వుదయం బిగంపేట విమానాశ్రయంలో బయలుదేరాడని, ఆ ప్రాంతం మబ్బులతో నిండివుండగా, దూరంగా వచ్చాడని, మధ్యలో దిక్కుచి చెడిపోగా, దిక్కుతోచక పెట్రోలు అయిపోయ్యే పరిస్థితులో, విమానం 10 వేల అడుగుల ఎత్తున, 300 మైళ్లవేగంలో వున్నప్పుడు, పేరాచూట్ నుండి దూకాడని, క్రింద పడినతర్వాత పేరాచూట్ చే కొంతదూరం యీడ్వబడినందున చేతికి కొంతదెబ్బ తగిలిందని తెలుస్తున్నది. ప్రమాదం జరిగిన తర్వాత చంగప్పను ప్రథమంలో పలుకరించినది శ్రీ ఓబులరెడ్డి ప్రభృతులేనట. విమానంలో వుండినదిగూడా చంగప్ప ఒక్కడేనట. మా. వి.

[illegible]

### జిల్లా డాక్టర్లు

[illegible]

### క్షయాసుపత్రికి ధర్మం

[illegible]

### రాజకీయబాధితుల సంఘం

[illegible]

### ఏ. సి. రెడ్డికి విందు

[illegible]

### పవ్వేరు స్త్రీల పంచాయతి

[illegible]

### పింగాణి కార్మికులసమ్మె

[illegible]

### ఎల్లాయపాళెం పంచాయతీ బోర్డు

[illegible]

PHOTO
GOODS
GROUPS
&
PORTRAITS
Black & White or Colour

PHOTO STORES
GEVAERT DEALERS
Trunk Road -NELLORE

## నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

### ఏ. సి. రెడ్డి గెలుపు

[illegible]

### సిద్దయ్యనాయుడి విజయం

[illegible]

### రేబాల లక్ష్మయ్య దాన వాగ్దానాలు

[illegible]

### డి వై. యస్. పి., ఎస్. ఎస్. ఎస్. రెడ్డి బదిలీ

[illegible]

### ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితం : 1923.

[illegible]

సేవింగ్సుబ్యాంకు అక్కౌంటు

[illegible]

—ఎల్లేశ్వరపు రామచంద్రమూర్తి.

